నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023

HYDERABAD

పేజీలు PAGES : 16


## గులాబీ దళం
# కీలక భేటీ నేడు

- జలవిహార్‌లో జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం
- ఇక 45 రోజులు ప్రచార పర్వంలోనే...
- రేపటి నుంచి పాదయాత్రలు
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించనున్న అభ్యర్థులు
- ప్రజాక్షేత్రంలో అనుసరించాల్సిన విధానాలపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

12

విజయోస్తు..



తన పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి ఆశీర్వాదం కోసం వెళ్లిన ఎమ్మెల్యే గాంధీకి ఆదివారం రాత్రి బీఫాం అందజేస్తున్న పార్టీ అధినేత, సీఎం కేసీఆర్



# మరో లక్ష డబుల్ ఇండ్లు

- గ్రేటర్‌లో ఆత్మగౌరవ సౌధాలు
- నిరుపేదలకు బీఆర్‌ఎస్ వరాలు
- మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ హామీ
- ఇప్పటికే 69 వేల ఇండ్లు ఉచితంగా అందజేత
- అర్హులందరికీ ఇండ్లు.. దశల వారీగా పంపిణీ
- దేశంలోనే ఎక్కడా లేని ఆదర్శవంతమైన పథకం

మహానగరంలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఎం కేసీఆర్ మరింత భరోసా ఇచ్చారు. ఆదివారం ఎన్నికల మ్యానిఫెస్టోలో గ్రేటర్ హైదరాబాద్‌కు మరో లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రకటించారు. ఇప్పటికే 69వేల ఇండ్లను ఉచితంగా అందజేసిన ప్రభుత్వం..దశల వారీగా అర్హులకు ఇండ్లను పంపిణీ చేయనున్నది. ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యమైనా.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే డబుల్ ఇండ్ల పథకాన్ని కొనసాగిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటికే లక్ష ఇండ్ల నిర్మాణం చేయగా, వచ్చే ప్రభుత్వంలో మరో లక్ష ఇండ్లను నిర్మాణం చేస్తామని హామీనిచ్చారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని, మళ్లీ సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తామని సంతోషంగా చెబుతున్నారు.

3



ప్రజా సంక్షేమ మ్యానిఫెస్టోను విడుదల చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ నందకిశోర్‌వ్యాస్ బిలాల్ తదితరులు

# కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా

9

- ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో
- మనసున్న ముఖ్యమంత్రి అంటూ జనం హర్షాతిరేకాలు



## సౌభాగ్యలక్ష్మి ఉయ్యాలో.. సంబురమాయే ఉయ్యాలో..

రెండో రోజు అటుకుల బతుకమ్మను పురస్కరించుకుని నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలకు హాజరైన మహిళలు

- రామంతాపూర్, అక్టోబర్ 15

# సీటు.. నోటు.. హాటు

I

కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు





తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్‌లో గ్రేటర్ పరిధిలోని పద్నాలుగు నియోజకవర్గాల్లో దాదాపు అన్ని స్థానాల్లోనూ అసమ్మతి సెగలు భగ్గుమన్నాయి. ఇందులో మేడ్చల్, ఉప్పల్ స్థానాల్లో అగ్గి రాజుకున్నది. పెండింగులో పెట్టిన మిగిలిన పది స్థానాల్లో తొమ్మిది చోట్ల కూడా భారీ ఎత్తున అసమ్మతి పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. నివురుగప్పిన నిప్పులా పరిస్థితి ఉండటంతోనే జాబితా ప్రకటించలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో సీటుకు నోటు తెరపైకి వచ్చిన మహేశ్వరం కూడా పెండింగులోనే ఉండగా... ఇప్పటికే వెల్లడైన తొలి జాబితాలోనూ సీటుకు నోటు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

– సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)

- తొలి జాబితా ప్రకటనతోనే ప్రకంపనలు
- ఇంకా పెండింగ్‌లోనే కీలకమైన నియోజకవర్గాలు
- నివురుగప్పిన నిప్పులా తొమ్మిది నియోజకవర్గాలు
- మరిన్నిచోట్ల వెలుగులోకి సీటుకు నోటు వ్యవహారం



హబ్సీగూడలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు